# చీకటి బ్రతుకులు



= రచన : శ్రీ చిల్లా సత్యనారాయణ రెడ్డి =

అవుటర్ సిగ్నల్ దగ్గర ఆగిన బండిలోంచి అందరూ దిగారు. నేనూ దిగాను. యింజను దగ్గర గుమిగూడిన వాళ్ళలో నేనూ ఒకడి నయ్యాను.

బండిక్రింద పడిన స్త్రీ శరీరం కుప్పలా పడివుంది. తలమాత్రం ఎటో చెదిరిపోయింది. ఆ రక్తపు మడుగులో ఆ నిర్భాగ్య స్త్రీని చూసినప్పుడు నా హృదయం ఎలాంటి బాధని అనుభవించిందో అది భాషలో పెట్టి; యిలా కథగా రూపొందించి; మీ ముందు వుంచగల శక్తి నాకు లేదు.

అయినా నాకు జరిగిన అనుభవం గనుక నేను తప్పక రాస్తున్నాను.

బండిలోంచి దిగిన గార్డు టి. సి. లు జనంలో పోగయ్యారు.

డ్రైవరు మాత్రం జరిగిన విషయాన్ని ఏదో జరిగిందిలే అని సరిపెట్టుకోలేక పోతున్నాడు.

ఎందుచేతనంటే చూస్తుండగా రైలుదారి పక్కనే నడుస్తూ నడుస్తూ; సరిగ్గా యింజను దగ్గరవుతుండగా ఆమె పట్టాలమీద పడిందట.

అది గ్రహించిన వెంటనే పాపం! డ్రైవరు శతవిధాలా ప్రయత్నంచేసి బండిని ఆపాడు.

కానయితే ఏం లాభం?

యాక్సిడెంట్ జరిగిన యీభయి గజాల ముందుకు ... ండి.

... ంద నలిగి ముద్దయిన శరీరం, రక్తపు ... గా భయంగా; చూసినవా... ముక్కుమీద వ్రేలేసుకునేలా తక్షణం బ్రతుకుమీద విరక్తి పుట్టించేలా కనబడింది.

అది చూసినవాళ్ళెవరికీ ఆ స్త్రీని గురించిగాని; ఆమె గత చరిత్రగాని తెలియవు.

కొందరు జాలిపడ్డారు.

కొందరు విచారించారు.

కొందరు ఛీదరించుకున్నారు.

కాని ఎవరికెవరు? అన్నట్లు గార్డు విజిలెయ్యటంతో బండెక్కి తమ తమ స్థానాల్లో కూర్చున్నారు.

గాలిలో వూగుతున్న పచ్చ జండాని అల్లంత దూరంలో అవుపిస్తూన్న అవుటర్ సిగ్నల్‌ని మార్చి మార్చి చూస్తూ పిచ్చివాడిలా బండెక్కాను నేను.

ఆ తర్వాత కొంతకాలానికి సేకరించిన సమాచారం యిది.

ఆ స్త్రీ పేరు నూకలు.

భర్త మిల్లులో పనిచేసేవాడు.

ప్రొద్దుటనగా పనిలోకి పోతే చీకటిపడేముందు యింటికి చేరుకుంటాడు.

తాగుడూ, జూదం వాడి అలవాట్లు.

ప్రేమగా పెరుగుతున్నారిద్దరు పిల్లలు.

ఇంటికి జీతం యివ్వడు.

వూరునిండా అప్పులు చేసి అడిగిన వాళ్ళకి ఎగనామం పెట్టి, యింట్లో భార్య డబ్బు అడిగినప్పుడ రాద్ధాంతంచేసి వళ్ళు హూనంచేయకుండా గాని వెళ...

నూకాలు అక్కడా అక్కడా కూలి పనులుచేసి ... ల్లి పోషిస్తూ వస్తుంది.

అది పనిచేస్తున్నట్లు వాడికంటికి కనిపించరాదు. కనిపిస్తే ఆత్మాభిమానం దెబ్బతింటుంది. వాడయినా దాన్ని పోషించలేడు. దాన్ని కష్టపడనివ్వడు. యిదీవరస.

అయినా అలాగే అగచాట్లు పడుతూ కాపురం వెలగబెడుతోంది నూకాలు.

రంగడు పనికెళ్ళిందాకా యింటి పట్టునేవుండి పిల్లలకింత సంరక్షణచేసి పనిలోకి బయల్దేరుతుంది నూకాలు.

ఎవరింట్లోనయినా సరే వళ్ళు దాచుకోకుండా లక్షణంగా చకచకా పనిచేస్తుంది.

బింకమయిన దాని శరీరపుసొగసు; అందమయిన దాని కట్టూ బొట్టూ; అందర్నీ ఆకర్షిస్తుంది. అన్నిట్నీ మించి ఆ మంచితనం; ఆ చలాకీతనం అందర్నీ తనచుట్టూ తిప్పుకుంటూ వుంటాయి.

ఆరోజు పన్లు ఎంతతొందరగా తెముల్చుకుందామన్నా వీలయిందికాదు.

చీకటి పడుతున్నకొద్దీ నూకాలుకు ఆతృత ఎక్కువవుతూంది త్వరత్వరగా పనులు ముగించుకుని గబగబా యింటివేపు బయలుదేరింది.

చిక్కగా వ్యాపించిన చీకటి. మబ్బులు క్రమ్మిన ఆకసం. వుండుండి వీస్తున్న యీదురుగాలికి చుక్కలు వణుకుతున్నట్లున్నాయి.

నూకాలుకెందుకో భయమేసింది.

అదురుతున్న గుండెల నడక వేగాన్నితో పెంచింది.

అదిచూసిన ఆకాసం వురుమురిమి గర్జించింది.

మబ్బుకి గాలితోడై సన్నని వానతుంపర ప్రారంభమయింది.

నూకాలు నడక పరుగుతో కూడుకుంది.

అదిచూచిన వానజల్లు జోరు హెచ్చింది.

అలిసిపోయిన నూకాలు ఆంతకన్నా ముందే తడిసిపోయింది.

వూరిచివర మర్రిచెట్టు ఆమెకు ఆశ్రయమిచ్చింది.

తడిసిన బట్టలు వంటికి అతుక్కుపోయి చలిపుట్టింది.

తడిసిన తలమీంచి ధారలు కట్టిన నీటిబిందువులు ఆమె చెంపలమీదుగా జారుతున్నాయి.

అంతలోనే చెట్టు మొదట్లో ఏదో అలికిడి వినిపించింది.

కళ్ళు చించుకు మరీ చూసింది నూకాలు బితుకు బితుగ్గా.

ఏమీ కనిపించలేదు.

గుండెలు దడదడా కొట్టుకుంటున్నాయి.

గజగజ వణుకుతోంది శరీరం.

చీకట్లో...

అస్పష్టమయిన ఆకారమేదో తనని సమీపిస్తున్నట్లు గ్రహించింది నూకాలు.

భయంతో కెవ్వున కేకేసింది.

ఆమె కేకని లక్ష్యపెట్టకుండా తన బాహుబంధంలో బంధించి హృదయానికేసి గాఢంగా హత్తుకుంటున్నారెవరో!?

బలంగా పెనవేసుకుపోయిన ఆ చేతుల్ని విదిలించటానికి పెనుగులాడ్తోంది నూకాలు.

రక్షణకోసం పెద్దగా కేకలేస్తోంది.

కాని—

ఆమె కేకలు వర్షపు హోరులో కలిసిపోతున్నాయి.

ఆ వ్యక్తి ఎవరోకాని ఆమెకి వూపిరి తిరక్కుండా చేస్తున్నాడు.

ఆమె ముఖం ముందుకు వంచి గాఢంగా ముద్దు పెట్టుకోబోయాడు.

సమయానికి చాచి లెంపకాయ కొట్టింది నూకాలు.

జిగేల్‌న మెరుపు మెరిసి ఎక్కడో పిడుగుపడింది!

ఆ వెలుతుర్లో నూకాలు అతని పట్టు విడిపించుకుని యింటివేపు పరుగుతీసింది.

ఆయాసంతో రొప్పుతూ రోజుతూ యిల్లు చేరుకున్న నూకాలు నీరసంతో నీరుగారిపోయింది.

అనుకోనిదేదో జరుగుతుందని ఆమె మనసు శంకిస్తూనే వుంది.

ఎదురుగా యముడిలా ప్రత్యక్షమయిన రంగడు.

త్రాగిన కైపు వాడి కళ్ళలో ఎరుపు రంగు పులుముకుంది.

కోపంతో జేవురించిన ముఖం.

సడుతున్న విశాల వక్షం.

పై ప్రాణాలు పైనే పోయా...

Please ...వరించుక... ward Enqu... ...క్కడ కలుకుతు...